ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి

-అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి -అంగన్ వాడీల వేతనం ఓ కోసం బటన్ నొక్కండి
-అంగన్‌వాడీల 36 గంటల ధర్నాను ప్రారంభించిన ఎంఎ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఐసిడిఎస్ పథకానికి బడ్జెట్‌ను పెంచాలని, అంగన్ వాడీలను ఉద్యోగులుగా గుర్తించి వేతనం కనీసం రూ.15 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎ.గఫూర్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం కర్నూలు ధర్నా చౌక్ లో 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని ఎంఎ. గఫూర్ ప్రారంభించి మాట్లాడారు. అన్ని పథకాలకు బటన్ నొక్కే ముఖ్యమంత్రి అంగన్‌వాడీల వేతనాలు పెంచి బటన్ నొక్కాలని సూచించారు. అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువ వేతనం ఇస్తానని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, తెలంగాణలో రూ.13500 అంగన్‌వాడీలకు ఇస్తుందని ఆంధ్రప్రదేశ్ ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. కనీసం రూ.15000 అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ఐసిడిఎస్‌కు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తుందని అన్నారు. బడ్జెట్ తగ్గించడం వల్ల పథకం నడిచే పరిస్థితి లేదని, ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు రిటైర్మెంట్ తర్వాత గ్రాడ్యుటి ఇవ్వాలని చెప్పిందని, రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వానికి కానీ పట్టడం లేదని విమర్శించారు. ప్రక్క రాష్ట్రం కర్ణాటకలో అంగన్‌వాడీ ఉద్యోగులు 10 రోజులపాటు ఆందోళన చేసి అప్పటి ప్రభుత్వాన్ని మెడలు మంచి హక్కులు సాధించుకున్నారన్నారు. ప్రస్తుతం ఇప్పుడు కొనసాగుతున్న ప్రభుత్వం కూడా గతంలో ఇచ్చిన హామీని అమలు చేస్తామని విస్మరించారన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు ఆందోళనకు పిలిపిస్తే దాన్ని నిర్వీరం చేయడం కోసం సచివాలయ ఉద్యోగులను ఉపయోగించుకోవడం దారుణమైన చర్య అన్నారు. ఐసిడిఎస్ పథకంలోని లబ్ధిదారులకు నాణ్యమైన తిండిని పెట్టాలని, అంగన్వాడి ఉద్యోగులు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అనేక సందర్భాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోవు కాలంలో అంగన్వాడి ఉద్యోగులు ఐక్యమై ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. అందరికీ సంక్షేమ పథకాలకు బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఒక బటన్ నొక్కి వారికి చేయూత ఇవ్వాలని చురకలంటించారు. అంగన్వాడీలలో ఇచ్చే గుడ్లు,రాష్ట్రప్రభుత్వం తయారు చేస్తుందో లేక వారి ఆదేశాలతో ఎవరైనా తయారు చేస్తున్నారో తాటికాయ ముంజలు ఉన్నంతే ఉన్నాయని, పౌష్టికాహారం అంటే నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటయు జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ పి నిర్మల మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్.రాధాకష్ణ, ఎండి.అంజిబాబు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న ఆందోళన చాలా న్యాయమైందని, వారి ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రుక్మిణమ్మ, వెంకటమ్మ, నాయకత్వంలో జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఉమాదేవి, సిఐటియు నాయకులు సాయిబాబా, విజయ్, ప్రభాకర్, మహమ్మద్ రఫీ ,మోహన్, గఫూర్‌మియా, అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు గోవర్ధనమ్మ, విజయ భారతి, జ్యోతి, వరలక్ష్మి, విజయ్‌కుమారి, బాలదరగమ్మ, ఆశా, వర్కర్ల యూనియన్ నాయకురాలు రమీజాబి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ.గఫూర్

నినాదాలతో హోరెత్తిన ధర్నాచౌక్

అంగన్‌వాడీల 36 గంటల మహాధర్నాకు జిల్లా నలుమూలల నుండి భారీఎత్తున తరలివచ్చారు. ధర్నా చౌక్ అంగన్వాడీ ఉద్యోగుల నినాదాలతో హోరెత్తింది. చంటి పిల్లలతో ధర్నాకు హాజరయ్యారు. రాష్ట్రప్రభుత్వ వైఖరి నశించాలని, అంగన్‌వాడీలకు పని భారాన్ని తగ్గించాలని, ఐసిడిఎస్‌కుబడ్జెట్‌ను పెంచాలని, అంగన్‌వాడీలకు వంటగ్యాస్‌ను ఉచితంగా అందించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఉద్యోగంలో మరణిస్తే కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించి ప్రమాదం బీమా సదుపాయం కల్పించాలని నినాదాలు చేశారు. ఎండ వేడికి చమటలు పట్టినా దాహం వేసినా నడిరోడ్డుపై బైటాయించి కూర్చున్నారు. ఇప్పటికి జిల్లాల్లో మాత్రమె చేస్తున్నామని, రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చోట చేరి ఉద్యమిస్తామన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, మాట తప్పని మడమ తిప్పని జగన్మోహన్ రెడ్డి ఎందుకు మాట తప్పుతున్నవాని మహిళ అంగన్వాడీ ఉద్యోగులు ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో అంగన్‌వాడీలు ఐక్యత ఏమిటో చూపిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు ,సలహాదారుల వేతనాలు పెంచుకున్నారని, మా వేతనాలు ఎందుకు పెంచరని విమర్శించారు. వార్డు మెంబర్ నుండి ఎమ్మెల్యే దాకా అందరూ పరిశీలించి వేదించేవాళ్లే మరి వేతనం పెంచేవాళ్ళు ఎవరని ప్రశ్నించారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు రోడ్డున వెళ్లే వారు సైతం నిలబడి వారి నినాదాలు వింటూ సంఘీభావాన్ని ప్రకటించారు.

తగ్గనున్న పత్తి సాగు

-నకిలీల బెడద, లోటు వర్షపాతం ప్రభావం
- ఇప్పటి వరకూ 10 శాతమే సాగు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో ప్రధాన పంటగా ఉండే పత్తి సాగు ఈ ఏడాది తగ్గుతోంది. ఒక వైపు నకిలీల బెడద, మరో వైపు లోటు వర్షపాతం పత్తి సాగుపై ప్రభావం చూపుడుతున్నారు. దీంతో ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా 10 శాతం మాత్రమే పత్తి సాగు అయింది...

పత్తి సాగు ప్రధానంగా ఉండే జిల్లాల్లో కర్నూలు జిల్లా కూడా ఒకటి. ప్రతి ఏడాది జిల్లాలో అత్యధికంగా పత్తి పంటను సాగు చేశారు. అలాంటి పత్తి పంట సాగు ఈ ఏడాది తగ్గేటట్టు కనిపిస్తోంది. ఒక వైపు నకిలీ విత్తనాల వల్ల ప్రతి ఏడు రైతులు నష్టాలు మూట కట్టుకుంటుండగా మరో వైపు ఈ ఏడాది లోటు వర్షపాతం పత్తి పంట సాగుపై ప్రభావం చూపుతున్నాయి. తొలకరి వర్షాలు ప్రారంభమై దాదాపు నెల కావస్తున్నా ఇప్పటి వరకూ ఖరీఫ్ సాగుకు అడుగులు ముందుకు పడటం లేదు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకూ సాధారణ సాగులో కేవలం 8.2 శాతం మాత్రమే విత్తనాలు వేశారు. జిల్లాలో మొత్తం సాధారణ సాగు 10,53,900 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 86,770 ఎకరాల్లో మాత్రమే రైతులు విత్తనాలు వేశారు. జూన్ నెలలో 77.7 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 46.9 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. వర్షాలు ఆశించిన రీతిలో పడకపోవడంతో విత్తనం విత్తేందుకు రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రధాన పంటగా ఉండే పత్తి సాధారణ సాగు 6,25,067.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 65,155 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. 10.4 శాతం పంట మాత్రమే సాగైంది. వర్షం లేకపోవడం వల్ల ఇప్పటికే పలు ప్రాంతాల్లో పత్తి చెట్లు ఎండిపోతున్నాయి.

గత రెండేళ్లుగా పత్తి విత్తనాలు రైతులకు నష్టాలను మిగిల్చాయి. రెండేళ్ల క్రితం అత్యధికంగా క్వింటా పత్తి రూ.12,500 వరకూ పలికింది. దీంతో గతేడాది పత్తి సాగు వైపు రైతులు మొగ్గు చూపారు. సాధారణ సాగుకు మించి పత్తి పంటను సాగు చేశారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొన్ని పత్తి విత్తనాల కంపెనీలు కల్తీ విత్తనాలను యథేచ్ఛగా అమ్మి సొమ్ము చేసుకున్నాయి. దిగుబడులు లేకపోవడంతో రైతులు నష్టాలను చవిచూశారు. నకిలీ విత్తనాల దాటికి 5 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టపోయింది. సూపర్ కాటన్, జంగి, ఆదిత్య, అఖిర, తడాకా, సూపర్, వింధ్య, లయన్, స్టాలిన్, 3228, కిలాడీ, 429 సూర్య, బిగ్‌బాస్, రాధిక, బిజి 2 వంటి 30 రకాల కంపెనీల విత్తనాలను కొని పంట దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టపోయారు. కోట్లల్లో రైతుల పెట్టుబడి మట్టిపాలైంది. మరో వైపు కల్తీ పత్తి విత్తనాల రాక ఆరంభమైంది. కల్తీ విత్తనాలు యథేచ్ఛగా మార్కెట్‌లోకి వచ్చి చేరుతున్నారు. నకిలీ, కల్తీ విత్తనాలపై దృష్టి సారించాల్సిన వ్యవసాయశాఖ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టడం లేదు. జిల్లా పునర్విభజనలో నేపథ్యంలో తనిఖీలు చేసేందుకు సిబ్బంది కొరత ఉందని సాకుగా చెబుతున్నారు. ఏప్రిల్ నుంచే వ్యవసాయాధికారులు బృందాలుగా ఏర్పడి విత్తన శుద్ధి కేంద్రాల్లో తనిఖీలు చేయాల్సి ఉండగా ఆ ఊసే లేకుండా పోయింది. బిటి విత్తనాలకు సంబంధించి కో మార్కెటింగ్ లేకపోవడంతో సెంట్రల్ సీడ్ లైసెన్సు కలిగిన కంపెనీలకు చెందిన రకాలతో వివిధ కంపెనీలు ఆయా బ్రాండ్లతో బిటి పత్తి విత్తనాలను సిద్ధం చేస్తున్నాయి. కొన్ని కంపెనీల పేర్లతో కల్తీ విత్తనాలు మార్కెట్‌లోకి వచ్చి చేరుతున్నాయి.

నకిలీ విత్తనాల వల్ల కాయలు లేని పంట (ఫైల్)

సోలార్ బాధిత రైతులకు పునరావాసం కల్పించండి

ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సోలార్ పరిశ్రమలో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే పురావసం కల్పించాలని ఎపిరైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోలార్ పరిశ్రమలో భూములు కోల్పోయిన రైతులకు హైకోర్టు ఆదేశాల మేరకు పునరావాసం కల్పించాలని కర్నూలు ఆర్‌డిఒ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి జి.రామకృష్ణ మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. సోలార్ పరిశ్రమ కోసం 2015లో భూములు రైతుల నుండి తీసుకున్నారని, ఎనిమిదేళ్లయినా ఇంతవరకు పునరా వాసం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినా ఆదే శాలను అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేసి రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శి ంచారు. ఒకపక్క భూములు పోయి పనులు లేక అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని అటువంటి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పునరావాసం కోసం జిల్లా లోక్ అదాలత్ కోర్టులో 2019 లో కేసు వేశారని అప్పటినుండి జిల్లా కలెక్టర్ , ఆర్‌డిఒ తహశీల్దార్ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల పట్ల సానుకూలంగా స్పందించి రైతులకు అనుకూలంగా నివేదికలు పంపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో రైతులు దశలవారీగా ఆందోళనలు చేపడతారని హెచ్చరించారు. అనంతరం ఆర్‌డిఒకు వినతి పత్రం ఇచ్చారు. ఆర్‌డిఒ స్పందిస్తూ ఈనెల 18వ తారీకులోగా నివేదికలను తయారుచేసి లోక్ అదాలత్ కోర్టుకు సమర్పిస్తామని హామీఇచ్చారు. రైతు సంఘం మండల అధ్యక్షులు బి.చంద్రబాబు నాయుడు, వ్యకాసం మండల అధ్యక్షులు చాంద్‌బాష , రైతులు మల్లమ్మ, లక్ష్మీదేవి, మనోహర్, నాగన్న భూషన్న, పాల్గొన్నారు.

జి.రామకృష్ణ నాయకత్వంలో ధర్నా చేస్తున్న రైతులు

సిటిజెన్ ఫీడ్ బ్యాక్‌లో భాగస్వామ్యం కండి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ కోరారు. సోమవారం సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ ద్వారా 'స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్స్ ఫీడ్ బ్యాక్' కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం ఈనెల 1 నుండి ప్రారంభమైందని స్వచ్ఛ సర్వెక్షన్‌లో భాగంగా కర్నూలు నగరం కు 2021, 2022 సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థాయి కి చేరి, మంచి ప్రగతి సాధించిందని అన్నారు.

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించండి

కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని కలెక్టర్ డాక్టర్.జి.సృజన సూచించారు. "ప్రపంచ జనాభా దినోత్సవం" కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ జెసి. నారపురెడ్డి మౌర్య, జిల్లా వైద్య శాఖ అధికారి రామ గిడ్డయ్య ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ నియంత్రణ పాటించిన కుటుంబాలకు లక్కీ డిప్‌ను జిల్లా కలెక్టర్ జి. సజన,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, తీశారు.. లక్కీ డిప్ లో గెలుపొందిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

ప్రపంచ జనాభాదినోత్సవం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ,జెసి డిఎంహెచ్ఓ

చైతన్య రథం పై నుంచి మాట్లాడుతున్న బిటి నాయుడు

వైసిపిని గద్దె దించుదాం : బిటినాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించుదామని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు టిడిపి కార్యకర్తలకు సూచించారు. సోమవారం ఓరకల్లు మండలం నన్నూరు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాలలో చైతన్య రథయాత్ర కొనసాగింది. బిటి నాయుడు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యునతి కోసం భవిష్యత్తుకు గ్యారెంటీ అని మినీ మేనిఫెస్టోను ప్రకటించారని తెలిపారు. మేనిఫెస్టో వివరాలను రాష్ట్ర ప్రజలకు తెలపడానికి చేపట్టిన చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర) కార్యక్రమం నంద్యాల పార్లమెంట్, పాణ్యం నియోజకవర్గం, ఓర్వకల్ మండలం పరిధిలోని నన్నూరు, లోదిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాలలో కొనసాగించామన్నారు. టిడిపి నంద్యాల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, పాణ్యం ఇన్చార్జి గౌరుచరితారెడ్డి, కొడుమూరు నియోజకవర్గం ఇంచార్జి ఆకేపోగు ప్రభాకర్. స్థానిక ఇంచార్జీలు పాల్గొన్నారు.

మహా పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పత్తికొండ

ఈ నెల 26 నుండి 31వ తేదీ వరకు సిపిఎం చేపట్టే పోయే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి కోరారు. సోమవారం పత్తికొండ గ్రామ సచివాలయం 2, 5లో నెలకొన్న సమస్యలను సచివాలయ ఉద్యోగస్తులకు వివరిస్తూ సిపిఎం నాయకులు పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ సిపిఎం జిల్లా సమగ్ర అభివృద్ధిపై మహాపాదయాత్ర చేపట్టబోతోందని, గ్రామలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మున్సిపల్ హాల్‌లో స్పందన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో ప్రధానంగా మురుగు నీటి వ్యవస్థ, జగన్నాథ గట్టు హౌసింగ్ కాలనీకి మౌలిక సదుపాయాలు, సిసి రోడ్లు వంటివి ఉన్నాయి. కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, ఎస్ఇ వేణుగోపాల్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రంగస్వామి, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై ఆరా తీయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలపై మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి వెళ్లినప్పుడు ఆరా తీయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి .సృజన జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య వినుతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా రీఓపెన్ శాతాన్ని తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా వచ్చిన అర్జీలకు సంబంధించి పెండింగ్ ఉన్న సర్వీసు రిక్వెస్టులు పెండింగ్ ఉండకుండా పూర్తి చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించి అవసరమైన సర్టిఫికేట్లు వారికి అందజేయాలన్నారు. డిఆర్ఓ నాగేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, సిపిఒ అప్పలకొండ, జిల్లా స్థాయి అధికారులు ,మండలాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గూడూరు నుండి చనుగొండ్ల మీదుగా కోడుమూరు వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని సిపిఎం నాయకులు మోహన్ నాయకత్వంలో స్పందనలో జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్యకు అర్జీని సమర్పిస్తున్న నాయకులు

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

పజాశక్తి-కర్నూలు క్రైమ్

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ఉసేనయ్య, నాయకులు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కర్నూలు మండల పరిధిలోని గార్గేయపురం, పసుపల, దిన్నెదేవరపాడు, గొందిపర్ల పంచలింగాల గ్రామాలలో పర్యటన చేసి సిపిఎం గ్రామ కమిటీ నాయకులతో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాలను గ్రామ సచివాలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు మండలంలోని అనేక గ్రామాల్లో డ్రైనేజీ నిర్మాణం లేక మురుగునీరు వాసనతో దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగడానికి సురక్షితమైన మంచినీరు లేక అపరిశుభ్రమైన నీరు తాగి రోగాల బారిన పడుతున్న పరిస్థితి ఉందన్నారు. సామూహిక మరుగుదొడ్లు లేక ఇళ్ల దగ్గర మరుగుదొడ్లు నిర్మించుకునే స్తోమత లేక అనేక గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన చేస్తున్న పరిస్థితి ప్రధానంగా ఉందని, ఇది చాలా అవమానకరమని వెంటనే సామూహిక మరుగుదొడ్లు నిర్మించి, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో వీధి స్తంభాలు పగిలిపోయాయని, వెంటనే వాటిని తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రాలు అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు, సిపిఎం మండల నాయకులు ఆంజనేయులు, శ్రీరాములు , సుభాకర్, బీసన్న, నరసింహులు, నాయకులు ఏసన్న, దివాకర్, సంజన, భూసన్న, ఈశ్వరయ్య, గోపాల్, మస్తాన్, మధు, ఎన్.రాజు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

32 35 వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

కర్నూలు హాస్పిటల్ : 32, 35వ వార్డు కల్లూరు, చింతలముని నగర్‌లలో ఉన్న సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ సిపియం ఆధ్వర్యంలో 84,85,86 , 89,91 సచివాలయాల అడ్మిన్ లకు వినతి పత్రాలు అందజేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జె.సుధాకరప్ప, జె. శ్రీనివాసులు, రామకృష్ణ మాట్లాడుతూ కల్లూరు హైవే పక్కన సర్వీస్ రోడ్డు రామిరెడ్డి తాత గుడి పోయే రోడ్డు పక్కన కాలువలో పంప్ హౌస్ నుండి కష్ణానగర్ కు వెళ్లిన మంచినీటి పైప్‌లైన్ దెబ్బతిని నీళ్లు వృధా అవుతున్నాయని, కాలవల్లోని మురుగు నీరు కలుస్తుందని పైప్ లైన్ రిపేరు చేయాలని తెలిపారు. త్యాగరాజ గుడి నుండి దేవ నగర్ కొరకు హంద్రి బ్రిడ్జిపై కరెంట్ పోల్స్ వేసి ఐమాక్స్ లైట్లు వేయాలని వక్కెర వాగు బ్రిడ్జి ఎత్తు పెంచి కొత్త బ్రిడ్జి వేయాలని సచివాలయం అడ్మిన్ లకు వినతిపత్రాలు సమర్పించారు.

సిచివాలయు అడ్మిన్‌లకు వినతిపత్రం ఇస్తున్న సుదాకరప్ప

ఒకరికి చెందిన సెంటు భూమి మాకొద్దు : కొత్తకోట

ప్రజాశక్తి -సి బెళగల్

ఒకరికి చెందినది సెంటు భూమి మాకొద్దని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇటీవల ఈర్లదిన్నెకు చెందిన మాజీ జడ్‌పిటిసి వెంకట్రామి రెడ్డి 28 సెంట్లు భూమిని ఆక్రమించినట్లు నాపై ఆరోపించారని అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈర్లదీన్నే లో గ్రామ పెద్దల సమక్షంలో తమ భూమిలోనికి వెళ్లి 461/బి సర్వేలో 7.20 ఎకరాలు మాత్రమే ఉందని అందులోనే మా కుటుంబీకులకు 2 ఎకరాల 4 సెంట్లు ఉందని , మిగిలినది వెంకట్రామి రెడ్డి కుటుంబాని దని అన్నారు. పొలాలకు రోడ్డు వేసుకోగా ఆయన పొలంలో కొలతల ప్రకారం తక్కువగా ఉండొచ్చని, మధ్యలో రోడ్డు ప్రక్కన మా భూమి ఉంధన్నారు. కొన్న మా భూమిలో వెంకట్రామి రెడ్డి భూమి ఆక్రమించుకోవడానికి, దౌర్జన్యం చేయడానికి అవకాశమే లేదని, మాకు సంబంధం లేని ఆరోపణలు చేస్తే సహించబోమని పేర్కొన్నారు.

స్పందనకు మూడు వినతులు : తహశీల్దార్

తహసీల్దార్ శేషఫణి సోమవారం స్పందన నిర్వహించగా మూడు వినతులు వచ్చినట్లు తెలిపారు. అందులో ఈర్లదిన్నెలో పునరావాస భూమిలో మా పొలం ఉందని ఒకరు, భూ రాస్తా సమస్యలున్నాయని ఓ ఇద్దరు స్పందనను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు.

భారీగా పెరుగుతున్న జనాభా

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జనాభా భారీగా పెరుగుతుందని దీంతో పర్యావరణంతో పాటు, మహిళలు ఆరోగ్య సమస్యలు, ఆహార కొరత వంటి సమస్యలు ఎదురవుతాయని మెడికవర్ హాస్పిటల్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు డాక్టర్ జ్యోత్స్న అన్నారు. ప్రపంచ జనాభాదినోత్సవం సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు ఆమె మాటల్లో..... ప్రపంచ జనాభా దినోత్సవం 2023 యొక్క థీమ్ ఏమిటంటే.. Unleashing the power of gender Equality: Uplifting the voices of women and girls to unlock our world, infinite possibilities....

ప్రపంచ జనాభా భారీగా పెరుగుతోంది. 2023 నాటికే 1,428.6 మిలియన్ల మైలురాయిని అధిగమించనుంది. ప్రతి ఏడాది 84 మిలియన్ల జనభా పెరిగుతుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న జనాభాకు సంబంధించిన సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుంది. అధిక జనాభా వలన కలిగే సమస్యలను ఇది హైలైట్ చేస్తుంది. అధిక జనాభా వలన పర్యావరణం, అభివృద్ధిపై కలిగే ప్రభావాన్ని తెలియజేస్తుంది. స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మానవ హక్కుల ప్రాముఖ్యత ఇలా అనేక అంశాలపై ఈరోజు చర్చ జరిగేందుకు అవకాశం కల్పిస్తుంది. తద్వారా భవిష్యత్తు కోసం సరైన చర్యలు తీసుకోవడానికి అందుకు సమాలోచనలు చేయడానికి అవకాశం కలుగుతుంది.

కానిస్టేబుల్‌ను కిడ్నాప్‌కు ప్రయత్నించిన మంత్రి అనుచరుడు

జిల్లా ఎస్‌పి వద్దకు చేరిన పంచాయతీ

ప్రజాశక్తి-ఆస్పరి

దొంగ నోట్ల చలామణిలో మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరుడు కానిస్టేబుల్‌ను కిడ్నాప్‌నకు యత్నించిన వ్యవహారం ఆస్పరి మండలంలో సంచలనంగా మారింది. మండల పరిధిలోని కారుమంచి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు అంజనయ్యకు ఆస్పరి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌తో సాన్నిహిత్యం ఏర్పడింది. కానిస్టేబుల్‌కు బళ్లారిలోని దొంగ నోట్లు చలామణి వ్యక్తితో పరిచయం ఉంది. బళ్లారిలో ఒక వ్యక్తి రూ.లక్ష ఇస్తే రూ.మూడు లక్షల దొంగ నోట్లు ఇస్తారని ఆశా చూపాడు. కానిస్టేబుల్ మాటను నమ్మిన అంజనయ్య మొదటగా రూ.నాలుగు లక్షలు బళ్లారికి చెందిన దొంగ నోట్ల చలామణి వ్యక్తికి అందించాడు. అంజనయ్య ఈ వ్యవహారం తనతోనే ఆపకుండా ముగ్గురి వ్యక్తులు నుంచి కూడా రూ.10 లక్షలు ఇప్పించి నట్లు ప్రచారము జరుగుతుంది. సంవత్సరం నుంచి చెల్లించిన డబ్బులు తిరిగి రాకపోవడంతో డబ్బులు పోయాయి అన్న ఆక్రోషంతో కానిస్టేబుల్ ను కిడ్నాప్‌కు యత్నించి నట్లు తెలుస్తుంది. బాధితులలో ఒక వ్యక్తి దొంగ నోట్ల చాలామని వ్యవహారంలో నష్టపోయామని ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై సీరియస్ అయినట్లు తెలుస్తుంది. కానిస్టేబుల్‌ను విఆర్‌కు పంపడమే కాకుండా మంత్రి అనుచరుడు అంజినయ్యను కూడా కర్నూలుకు పిలిపించారు. ఈ వ్యవహారంలో పోలీసుల సమగ్ర విచారణ చేస్తే వాస్తవ విషయాలు బయటకు వస్తాయి. ఈ విషయంపై ఎస్ఐని వివరణ కోరగా ఫోన్లో స్పందించలేదు.

ఆస్పరి కానిస్టేబుల్ సస్పెన్షన్: దొంగనోట్ల ఇస్తామని చెప్పి మోసం చేసిన కానిస్టేబుల్ పి. విజయ్ కుమార్ (పి.సి నెంబర్ 2910)ను సోమవారం సస్పెన్షన్ చేశారు. ఆస్పరి పోలీసుస్టేషన్‌లో 2020 నుండి విధులు నిర్వహిస్తున్నారు. 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. ఈ కేసు వ్యవహారంలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఏళ్లుగా పునాదులు దాటని కోర్టు భవనం

భవనం నమూనా

మందకొడిగా నిర్మాణ పనులు

ప్రజాశక్తి-ఆదోని

కోర్టుల్లో తారీఖ్ పే తారీఖ్ అనే డైలాగ్ బాగా అచ్చొచ్చిన్నట్టుంది. కేసుల్లో వాయిదాల మీద వాయిదాలు. మౌలిక సదుపాయాల్లో వాయిదాలు.. బిల్డింగులు కట్టడంలోనూ వాయిదాలు.. ఇలా వాయిదాల పరంపరం కొనసాగుతోందని న్యాయ వాదులు వాదిస్తున్నారు. ఆదోని బిల్డింగు నిర్మాణం 2017లో కోర్టు భవనాలు తరలించాలన్న ఉద్యమంతో స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉన్నచోటే భవనాలు నిర్మించాలని వాదన జరిగింది. న్యాయవాదుల డిమాండ్ ఫలించడంతో అప్పట్లో హర్షం వ్యక్తం అయింది. పనులు ప్రారంభం కావడంతో నిర్దేశించిన కాలంలోనే పనులు పూర్తవుతాయని అందరూ భావించారు మొదలైన పనులు కరోనా కారణంగా అర్థాంతరంగా నిలిచిపోయాయి ఆదోని కోర్టు భవనాల నిర్మాణం ఇప్పటి వరకూ పునాదులు కూడా దాటలేదు. 2021 జూన్‌లో అప్పటి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ రాధాకృష్ణ కృపాసాగర్ పాత భవనాలను పరిశీలించి వాటి స్థానంలో కొత్త ఆరు అంతస్తుల భవనం నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి నివేదించారు. నివేదిక ప్రకారం ప్రభుత్వం రూ.15 కోట్ల నుంచి రూ.17 కోట్లు నిధులను మంజూరు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని రోడ్లు భవనాల శాఖకు ప్రభుత్వం ఆదేశాలు కూడా జారీ చేసింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి పంపించారు. 2021 సెప్టెంబర్‌లో అప్పటి హైకోర్టు న్యాయమూర్తి వెంకటరమణ కోర్టు భవనాలకు భూమి పూజ చేశారు. తర్వగా భవనాలు అందుబాటులోకి వస్తాయని, అన్ని కోర్టులు ఒకే భవనంలో కొనసాగితే కేసులు కూడా త్వరగా పరిష్కారం అవుతాయని న్యాయవాదులు, కోర్టుకు వచ్చే కక్షిదారులు ఆనంద పడ్డారు. ఇప్పటికీ కోర్టు సముదాయం పూనాదులు కూడా దాటకపోవడంతో న్యాయవాదుల్లో నైరాశ్యం పెరుగుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న భవనాలు శితిలావస్థకు చేరుకున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చిన పరిసరాలు బురదమయం అవుతున్నాయి. బురదలో నడవలేక పాదం తీసి వేయలేక క్రింద పడ్డ సందర్భాలు ఉన్నాయి నిధులు ఉన్న పనులు సాగకపోవడంతో అందరిలో నిరాశ మొదలైంది. ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి

- జీవన్ సింగ్, న్యాయవాది

ఆదోనిలో కోర్టులు బ్రిటిషు కాలం నాటి భవనాలోనే కొనసాగుతున్నాయి. వర్షాలు వస్తే కోర్టుల్లో నీళ్ల వస్తున్నాయి. ఇటీవల ఆదోనిలో పర్యటించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి సమస్యను విన్నవించారు. నిర్మాణాలు పూర్తి చేయాలని విన్నంచారంటే నిధుల కొరత ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. అంతేకాకుండా కోర్టులో విలువైన పాత రికార్డులు పాడవుతున్నాయి. మౌలిక సదుపాయాలు కూడా సరిగా లేవు. ప్రస్తుతం పాత మున్సిపాలిటిలో అద్దెకు కొనసాగుతున్నాయి.

త్వరగా పూర్తి చేయాలి

- వీరన్న నాయుడు, న్యాయవాది, బీసీ సంఘం నేత.

భూమి పూజ చేసి నేటికి రెండేళ్లు పూర్తయింది. ఇప్పటి వరకూ పూనాదులు కూడా దాటలేదు. గెలాక్సి అనేకంపెనీ వారు టెండర్ దక్కించుకున్నారు. అనతంరం ఆ కంపెనీ కూడా ఇతరులకు సబ్ కాంట్రాక్టర్‌కు ఇచ్చిందని వార్తలు వస్తున్నాయి. ఏదీ ఏమైనా కోర్టు భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి సారించాలి.

కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

ప్రజాశక్తి-మంత్రాలయం

కర్నాటక రాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాలమంచి గ్రామానికి చెందిన గవిగట్టు మునీంద్రమ్మ 192 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా పాకెట్లను కర్నాటక రాష్ట్రానికి చెందిన రెండు బాక్సులను తమ గ్రామంలో అక్రమంగా అమ్ముకొనేందుకు తన గ్రామానికి తరలిస్తున్న సమయంలో ఎస్ఐ తన సిబ్బంది పోలీసులు భాస్కర్, మహిళా పోలీసు నిర్మల పట్టుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎమ్మిగనూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించారని తెలిపారు.

ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి సమస్యలను వివరిస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

జర్నలిస్టులకుపట్టాలిచ్చి ఇళ్లు నిర్మించాలి : ఎపిడబ్ల్యుజెఎఫ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి పట్టాలిచ్చి గృహాలు నిర్మించి ప్రభుత్వం ఇవ్వాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా అధ్యక్షులు ఎస్‌కె. షబ్బీర్, గౌరవాధ్యక్షులు వి.దేవేంద్రమూర్తి, ఉపాధ్యక్షులు వై వెంకటేష్, ఆర్థిక కార్యదర్శి ఎంఎస్.బేగ్ కోరారు. సోమవారం ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో ప్రతి జర్నలిస్టుకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, తాలూకా కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వానికి అర్హులైన అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని రెకమెండ్ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్న కేశవరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇంటి పట్టాల బదులు టీడ్కో ఇళ్లను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాలూకా నాయకులు ఎంజి9 న్యూస్ ఛానల్ ఎడిటర్ గౌస్, ఇలియాస్,నర్సన్న, సురేంద్ర, ప్రేమ్, మురళి, విజయ్, శేఖర్, రాజు, నరసింహులు,తదితర విలేకరులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్ కోసం ఎమ్మిగనూరు డిఎస్‌పి కార్యాలయం ముట్టడి

ప్రజా సంఘాల ప్రదర్శన, రాస్తారోకో, ధర్నా

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

తాలూకా పరిధిలోని గోనెగండ్ల మండలం, గంజహళ్లి గ్రామంలో 13 యేళ్ల బాలికపై అత్యాచారం జరిగి 22 రోజులు పూర్తయినా అందుకు సహకరించిన నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణమని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.ఆనంద్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఎమ్మిగనూరు శివ సర్కిల్ వద్ద కెవిపిఎస్ కార్యాలయం నుండి గంజహళ్లి గ్రామ ప్రజలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అన్నమయ్య సర్కిల్ మీదుగా ఆదోని రూట్‌లో డిఎస్‌పి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం గేటు ముందు ధర్నా చేశారు. ఎంతసేపటికి డిఎస్‌పి బయటికి రాకపోవడంతో ఆగ్రహించిన ప్రజలు, ప్రజా సంఘాలు డిఎస్‌పి కార్యాలయం ముందు ఉన్న రోడ్డుపై బైటాయించి డిఎస్‌పి బయటకు వచ్చేదాకా అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. తీవ్ర ఆందోళనతో బయటికి వచ్చిన డిఎస్‌పి వినతిపత్రం ఇచ్చి బాలిక అత్యాచారం కు సహకరించి, ఆ తరువాత అపహరించి అమ్మాలని చూసిన దరగయ్య, అయ్యన్న, చిన్నన్నలను వెంటనే అరెస్టు చేసి, నిందితులకు అమ్ముడుపోయిన ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్ రెడ్డి, గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నగేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండి ఆనంద్ బాబు, వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ సి.గురు శేఖర్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు బి.పద్మ, పిఎస్.సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రంగప్ప, కెవిపియస్ రాష్ట్రమహిళా నాయకులు డి.విజయమ్మ, ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షులు రాముడు, చర్మకార వృత్తిదారుల సంఘం, డప్పు కళాకారుల సంఘం, మాల మహానాడు జిల్లా కార్యదర్శులు ఆంథోని, కరుణాకర్, మల్లేష్, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మన్న మాట్లాడారు. ఎమ్మిగనూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రాష్ట్రంలోనే ఒక మాయని మచ్చలాగా అభం శుభం తెలియని 13 యేళ్ల బాలికపై అత్యాచారం జరిగితే.. అందుకు సహకరించిన ముగ్గురు నిందితులను 22 రోజులు పూర్తయినా అరెస్టు చేయకపోవడం, పోలీసుల అవినీతికి అద్దం పడుతోందన్నారు. పిర్యాదు చేసినా నిందితులపై కేసు నమోదు చేయకపోవడంతో 21న కర్నూలు జిల్లా స్థాయి అధికారులకు చెప్పుకుందామని వెళుతున్న బాధితులను ప్రజలను, గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి అడ్డుకుని బాలిక తల్లి ఆత్మహత్యాయత్నానికి దారి తీసేలా చేశాడన్నారు. డిఎస్‌పి సీతారామయ్య మాట్లాడుతూ ఈనెల 13న సాక్షులుగా ఉన్నవారు తమ కార్యాలయానికి వస్తే విచారిస్తామని, బాధితులు భయపడి రాలేక పోతే 14న నేనే గోనెగండ్లకు వస్తానని, అక్కడైనా వచ్చి విచారణలో పాల్గొన్న తదుపరి చర్యలు తప్పక తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధర్నా కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, వ్యకాసం జిల్లా నాయకులు దేవేంద్ర, కెవిపిఎస్ మండల కార్యదర్శి రాజా రమేష్, గంజహళ్లి గ్రామ పెద్దలు దురగయ్య, మాజీ సర్పంచి శ్రీనివాసులు, వెంకటేష్, ఖాజావలి, ఈశ్వరయ్య, అమ్మాయి తల్లిదండ్రులు లక్ష్మి, అర్జున్ తో పాటు మరో వంద మంది పాల్గొన్నారు.

డిఎస్‌పి కార్యాలయం ముందు ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎండి .అనంద్‌బాబు

'స్పందన'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఆదోని

ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం కోసం స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీల్లో ఆధార్ నంబర్ తప్పనిసరిగా పొందపరచాలన్నారు. ఆర్థిక పరమైన ఫిర్యాదులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇంజనీర్ రాజు, మెప్మా ఆఫీసర్ వీరారెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ ఉన్నారు.

ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలు

ప్రజాశక్తి- దేవనకొండ

అంగనవాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ సోమ, మంగళవారాల్లో కర్నూలులో చేపట్టిన ధర్నాకు సోమవారం మండల అంగన్‌వాడి అధ్యక్షులు జ్యోతి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు బయల్దేరారు. వారు మాట్లాడారు. ఉద్యోగ భద్రత లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిలో అనార్హత, పీఎఫ్ ఈఎస్ఐ, సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టామన్నారు.

వాలంటీర్లపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

- వైసిపి యువ నాయకులు శాంతి కుమార్

ప్రజాశక్తి- దేవనకొండ

సేవా భావంతో పనిచేస్తున్న వాలంటీర్లపై అసత్య ఆరోపణలు చేయడం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు తగదని వైసిపి యువ నాయకులు కాకర్ల శాంతికుమార్ అన్నారు. సోమవారం ఆయన లేకరులతో మాట్లాడుతూ ఏలూరు వారాహి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఎవరినైనా ప్రేమిస్తున్నారా, కుటుంబాల్లో ఎవరైనా వితంతువులు ఉన్నారా ఇలా వాలంటీర్లు సమాచారం సేకరించి హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారని చెప్పడం దారుణమన్నారు. వాలంటీర్లు పేద ప్రజలకు ఇంటి దగ్గరకు వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. కరోనా టైంలో బంధుమిత్రులు ఇళ్లకు రానప్పుడు కూడా వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి మందులు, పాలు, పెరుగు అందించారని గుర్తు చేశారు.వాలంటీర్ల పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకున్నాలని డిమాండ్ చేశారు.

బాలికలను ఇబ్బందులకు గురిచేసే వారిపై చర్యలు

- హాస్టల్ భవనం మార్చాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని బిసి కళాశాల బాలికల వసతి గృహంలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భరత్, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గర్ల్స్ కాలేజీ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ సోమవారం ధర్నా నిర్వహించి ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు పెడుతున్నారన్నారు. విద్యార్థులతో పనులు చేయించిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల నుంచి కరెంటు లేక అనేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అద్దె భవనంలో హాస్టల్ కొనసాగుతుందన్నారు విద్యార్థినిల సౌకర్యార్థం సొంత భవనం ఏర్పాటు చేయాలని, ప్రతినెల మెడికల్ క్యాంప్ నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, నాగరాజు రామస్వామి, గౌస్, సంయుక్త, నాగవేణి, రూప, రోజా, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన విద్యార్థులు

హార్టికల్చర్ ద్వారా రైతులు అభివృద్ధి చెందాలి

- ఎంపిడిఒ, ఎపిఒ

ప్రజాశక్తి కౌతాళం

హార్టికల్చర్ ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో సుబ్బరాజు, ఎపిఒ జుబేర్ అహ్మద్ కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ హార్టికల్చర్ కార్యక్రమాల క్రింద తూర్పు గోదావరి జిల్లా కడియం నర్సరీ నుండి మొక్కలు పంపిణీ చేశారన్నారు. ఈ మొక్కలను ఏరిగెరి, కౌతాళం, ఉరుకుంద, హాళ్వి, మల్లన హట్టి, గోతుల దొడ్డి, పొదల కుంట ఈ గ్రామాలకు 6200 టెంకాయ మొక్కలు, 610 మొక్కల నేరుడులను 65 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రఫీ ఆయా గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు వైసిపి నాయకులు మల్లయ్య, ఎంపిటిసి మూకన్నా, రైతులు పాల్గొన్నారు.

రూ.2 కోట్ల పందేనికి మేము సై

- టిడిపి రాష్ట్ర సాధికార సమితి సభ్యులు మల్లికార్జున

ప్రజాశక్తి -పెద్దకడబూరు : మాజీ ఎంపీపీ రఘురాం పత్రికా ప్రకటనలో బాలనాగిరెడ్డి గెలుపు ఖాయమని రెండు కోట్లు పందెం కాశారని, తిక్కారెడ్డి గెలుపు ఖాయమని రూ.రెండు కోట్ల పందేనికి తాము సై అని, పందెం డబ్బులు ఉరుకుంద ఈరన్న స్వామి దగ్గర డిపాజిట్ చేద్దామని టిడిపి రాష్ట్ర సాధికార సమితి సభ్యులు మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారిది అవినీతి సొమ్ము అని, తమది కష్టార్జితం అని తెలిపారు. గ్రామానికి గానీ, కనీసం కురువ కులానికి గాని ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేవారు. కురువ గేరిలో టిడిపి వెంట ఎంత మంది ఉన్నారో, వైసీపీ వెంట ఎంత మంది ఉన్నారో పంచాయితీ కట్ట దగ్గర నిరూపిద్దాం..దానికి నీవు సిద్ధమేనా అంటూ సవాల్ విసిరారు. ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు ఆరోపిస్తే సహించేది లేదన్నారు. టిడిపి టౌన్ కార్యదర్శి మీ సేవ ఆంజనేయులు, బీసీసెల్ నాయకులు తలారి అంజి, మొట్రూ ఈరన్న పాల్గొన్నారు.

అవినీతి చేసి ఉంటే నిరూపించు : మాజీ ఎంపిపి

తాను ఎంపిపిగా ఉన్నప్పుడు అవినీతి చేసి ఉంటే నిరూపించాలని మాజీ ఎంపీపీ రఘురాం ప్రతి సవాల్ విసిరారు. తాను వారిలాగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు, సిమెంట్ ఇటుకలు దోచుకుని తినలేదన్నారు.అవినీతి చేసిఉంటే ఊర్లో మొఖం చూపించు కోకుండా ఉండేవాళ్ళమని, ఏదైనాప్పటికీ 2024లో తిక్కారెడ్డి టిడిపి తరపున గెలుస్తాడని వేసిన పందేన్ని తాను స్వీకరిస్తున్నారని, ఉరుకుంద ఈరన్న స్వామిదేవాలయం దగ్గర ఈ సవాల్‌ను తాను గురువారం స్వీకరిస్తున్నానని తెలిపారు.

పేదల బాధలు చూసి వైద్యశిబిరం

పెంకులింటి అనిత 4వ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-హాలహర్వి

ఇక్కడి పేదల బాధలను గుర్తించి ఇక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని నిర్వహకులు తెలిపారు. హాలహర్వి మండల కేంద్రంలో సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పెంకులింటి వారి అనిత 4వ వర్ధంతి సందర్భంగా హాలహర్వి జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ లో డాక్టర్ శ్రీహరి, హిమ, డాక్టర్ మురహరి, డాక్టర్ సీనప్ప, మురహరి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం చేపట్టారు. డాక్టర్ శ్రీహరి హిమ, హాలహర్వి ఎంపిడిఒ ఆంటోని, తహశీల్దార్ మల్లికార్జున, సర్పంచి మల్లికార్జున, జడ్‌పిహెచ్ఎం వెంకటరమణ, స్కూల్ చైర్మన్ ఆంజనేయులు, వైసిపి మండల కన్వీనర్ భీమప్ప చౌదరి వైద్యులను శాలువాలతో సన్మానం చేశారు. డాక్టర్ మురహరి మాట్లాడుతూ మేం పుట్టిన నేలపై మా మండలానికి చెందిన పేద ప్రజలకు మేలు చేకూర్చాలని దృఢ సంకల్పంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయాలనుకుంటున్నామన్నారు. పేద ప్రజలకు వైద్యం అందించడంలో మాకు ఎంతో సంతోషంగా ఉన్నదని, ప్రతి ఒక్కరూ డబ్బు లేక వైద్యం అందక చాలా బాధలు పడుతున్నారన్నారు. ఇలాంటి వారి కోసమే ఉచితంగా శిబిరాలు ఏర్పాటు చేయాలనుకున్నామనారు. ఇక్కడి బాధితులను గుర్తించి హాలహర్విలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. మా కుటుంబం తీసుకున్న నిర్ణయం పేదవారి కోసం ఎంత ఖర్చయినా వెనకాడబోమని తెలిపారు.

వైద్యులను అతిథులను సన్మాస్తున్న నిర్వహకులు

సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కోసిగి రూరల్

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉద్దేశ్యమని ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్ళి సంక్షేమ పథకాల అమలుతీరును స్థానిక ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ప్రతి గడపకు వెళ్లి, వారితో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ గ్రామంలో కలియతిరిగారు. ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో జంపాపురం గ్రామ సచివాలయం పరిధిలోని ఐరన్‌గల్లు గ్రామంలో సర్పంచి రామాంజనేయులు అధ్యక్షతన సోమవారం మూడో రోజు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి, ప్రతి గడపతో అభ్యర్థనలను స్వీకరించారు. ఐరనగల్లు రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ రైలు ఆగేలా చూడాలని ప్రజలు కోరారు. పూర్తి అయిన ఇంటి బిల్లుల విషయంలో హౌసింగ్ డిఇ లాల్ కృష్ణయ్యపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇల్లు మంజూరయ్యేలా చూడాలని ఆదేశించారు. అవ్వతాతల, అక్కాచెల్లెళ్ళమ్మల ఆశీస్సులతో జగన్ మరోసారి సిఎం కావడం ఖాయమని అన్నారు. ఎంపిపి ఈరన్న, మండల కన్వీనర్ బెట్టనగౌడ్, శ్రీనివాసులు రెడ్డి, బసిరెడ్డి, జగదీష్‌స్వామి, మాణిక్యంరాజు, నాడిగేని నాగరాజు, దొడ్డి నరసన్న పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

ప్రజాశక్తి -పెద్దకడబూరు

పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డి మేకల గ్రామంలో బోయ ఈరన్న పొలంలో ఉపాధి హామీ పథకం కింద కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమానికి గ్రామ సర్పంచి చంద్రశేఖర్, వ్యవసాయ మండలి సభ్యులు గజేంద్ర రెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బోయ ఈరన్నకు 67 మొక్కలు ఉపాధి కింద మంజూరయ్యాయని వాటిని గట్లు వెంబడి నాటి వీటిని సంరక్షించుకోవాలని రైతులకు తెలిపారు.

NAME CHANGE

I, Gadiwan Abduallah (Old Name) S/o.Gadiwan Feroz R/o.H.No:1/203/53, 2nd NGO's Colony, Opp: SMB Function Hall, Adoni, Kurnool dist, AP., I Changed my name to Gadiwan Abdulla (New Name) Henceforth I will be known as Gadiwan Abdulla

IN THE COURT OF SPECIAL JUDICIAL MAGISTRATE OF I CLASS PROH & EXCISE :: KURNOOL

E.P No.239/2022 in O.S. No.45/2021

P. Gangadhar Goud S/o Late Lakshman Goud, aged about 44 years, Hindu, Business, R/O H.No.86/176-A, Doctors Colony, Kurnool, Now R/o H.No.86-46-K-R-N-46, F.C.1. Colony, Kurnool City, Kallur Mandal, Kurnool District.
...DHr

Vs

M. Hari Prasad s/o Rama Krishna, aged about 31 years, Hindu, Outsourcing employee, R/O H.No.57/22-A, Chidambarao Street, Kurnool City, Mandal & District.
...JDr

SUMMONS

Where as the DHr filed the above E.P against the JDr seeking to arrest and realize the E.P amount, you the JDr hereby directed to appear before this Hon'ble Court or appear through an Advocate on your behalf to file your counter and for trail with documents on **01-09-2023 at 10.30 A.M.** without fail otherwise the matter will be settled, in your absence, by this Hon'ble Court.

K. UMA HANUMANTHA RAO
ADVOCATE



గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన తుమ్మలచెరువు అలుగును చూపుతున్న ఆయకట్టు రైతులు

సమస్యల పరిష్కారంలో సిఎం విఫలం

- సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నేతలు
- అంగన్‌వాడీల 36 గంటల మహాధర్నా ప్రారంభం - పెద్ద ఎత్తున తరలివచ్చిన అంగన్వాడీలు, ఆయాలు

మహాధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఫల్యం చెందారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, జిల్లా అధ్యక్షులుఏసు రత్నం, ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేఖారాణి, నిర్మల విమర్శించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ వద్ద 36 గంటల మహాధర్నా చేపట్టారు. ఈ మహాధర్నాకు అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు భారీగా తరలివచ్చారు. ఈ మహాధర్నాకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేఖారాణి, నిర్మల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులని ప్రకటిస్తుంది కానీ వారికీ వేతనాలు నామమాత్రంగా ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు వీరికి వర్తింపజేయాలని అడుగుతున్నా ముఖ్యమంత్రిలో చలనం లేదని విమర్శించారు. గర్భిణులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ నిత్యం సేవలు అందిస్తున్న వీరి పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడటం సరైంది కాదన్నారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడంలేదన్నారు. స్కీమ్ పథకాలలో పని చేసే ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని విమర్శించారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని కోరారు. హెల్పర్ల ప్రమోషన్లుకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. రాజకీయ జోక్యం అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 5,300 జనాభా దాటిన మినీ సెంటర్‌లను మెయిన్‌గా మార్చాలన్నారు. వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, అంగన్వాడీ విద్యను బలోపేతం చేయాలని, పిల్లలకు యూనిఫామ్, అమ్మఒడి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, గ్రేడ్-2 సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని, లేకుంటే వైసిపికి పుట్టగతులుండవని హెచ్చరించారు. సిఐటియు నాయకులు తోట మద్దులు, కె.మహమ్మద్ గౌస్, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, బాల వెంకట్, వెంకట లింగం, శివరాం, రత్నమయ్య, భాస్కర్‌లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యలను పరిష్కారం చేయకపోతే అంగన్వాడీ కార్యకర్తలు సెంటర్లు మూసివేసి నిరవధిక సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లాలోని సెక్టార్ లీడర్లు సావిత్రి, వెంకటమ్మ, వెంకటలక్ష్మి, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, సరస్వతి, రోజా రమణి, హరిత, లక్ష్మీ నారాయణమ్మ, రవణమ్మ, వెంకటరవణమ్మ, వసంతలక్ష్మి, మంజుల, జిల్లా నలుమూలల నుండి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తుమ్మల చెరువు అలుగు ధ్వంసం

- 20 మీటర్ల మేర పగలగొట్టిన దుండగులు
- చివరి ఆయకట్టుకు అందని సాగునీరు - ఇబ్బందుల్లో రైతులు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని చిన్నదేవళాపురం గ్రామానికి చెందిన తుమ్మలచెరువు అలుగును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దాదాపు 20 మీటర్ల మేర అలుగును పగలగొట్టారు. తుమ్మలచెరువు విస్తీర్ణం 98 ఎకరాలు. చెరువుకున్న అలుగును 20 మీటర్ల కాంక్రీట్ గోడను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో చివరాయకట్ట రైతులకు సాగునీరు అందడం లేదు. సోమవారం గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దలు ధ్వంసమైన అలుగును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలుగు ధ్వంసం చేయడం వల్ల 600 ఎకరాల చివరి ఆయకట్టు రైతులకు చెరువు నీరు అందడం లేదన్నారు. తెలుగు గంగ ప్రధాన కాలువ నుండి చెరువును నింపి తద్వారా రెండు కార్ల వరి పొలాలు సాగు చేస్తామని, అలుగు ధ్వంసం చేయడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. చెరువు రక్షణ కోసం గ్రామ ప్రజలందరూ సమిష్టిగా జిల్లా కలెక్టర్‌కు, ఎస్‌పికి, మైనర్ ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రూ.5 కోట్లతో చెరువును అభివృద్ధి చేయడంతో సమృద్ధిగా సాగునీరు అందుతుందని, గత కొంతకాలంగా కొందరు స్వార్ధపరులు అలుగును ధ్వంసం చేయడంతో చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్, మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువును రక్షించి, అలుగును పటిష్టంగా నిర్మించాలని కోరుతున్నారు.

అలుగు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చెరువు అలుగు ధ్వంసం చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకోలి. తుమ్మల చెరువును రూ.5 కోట్లతో అభివద్ధి చేయడంతో ఆయకట్టు రైతులు సమృద్ధిగా పంటలు పండించుకునే వారు. అలుగున ధ్వంసం చేయడం వల్ల చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదు.

- కొరకంచి లింగారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు, చిన్నదేవలాపురం.

చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు

తుమ్మల చెరువుపై ఆధారపడి చాలామంది రైతులు జీవిస్తున్నారు. 600 ఎకరాల ఆయకట్టు కలిగిన తుమ్మలచెరువు అలుగును ధ్వంసం చేయడంతో చివరి అయకట్టుకు నీరు అందడం లేదు.

అవుకు నాగిరెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు చిన్నదేవలాపురం.

జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

తుమ్మలచెరువు పరిరక్షణకు మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. అలుగును ధ్వంసం చేసిన వారిని గుర్తించి జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి. ధ్వంసంమైన అలుగును పునరుద్ధరించి చివరి ఆయకట్టుకు నీరు అందేలా చూడాలి.

కంచర్ల గోవిందు, గ్రామ కమిటీ సభ్యులు చిన్నదేవళాపురం.

పెండింగ్ రిక్వెస్ట్‌లు పూర్తి చేయండి

- జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీకి పెండింగ్‌లో ఉన్న రిక్వెస్ట్‌లను రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, ఇతర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్షకు సంబంధించి నంద్యాల, శ్రీశైలం, బనగానపల్లి, డోర్నిపాడు, డోన్, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు తదితర మండలాల్లో అధికంగా పెండింగ్ వున్న సర్వీస్ రిక్వెస్ట్‌లను వెంటనే క్లియర్ చేసి నివేదికలను అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరై ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించేం దుకు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు, నందికొట్కూరు, బేతంచర్ల మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 11 నుండి 24 వరకు నిర్వహించే కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను డిఆర్ఒ, డిఎంహెచ్ఒ, ఇతర అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి

ఉద్యోగులు జవాబుదారిగా వ్యవహరించాలి

- శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానంలో పనిచేసే ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో జవాబుదారితనాన్ని పెంపొందించుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న సూచించారు. సోమవారం స్థానిక పరిపాలన భవనంలో పరిపాలన అంశాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుండి ప్రతి నెలలో రెండవ వారం పరిపాలన అంశాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి ఉద్యోగికి పారదర్శకత ఎంతో ప్రాముఖ్యమన్నారు. అందరూ సమయపాలన పాటించాలని, అందుకోసమే ముఖ ఆధారిత హాజరును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని విభాగాధిపతులు తమ కిందిస్థాయి సిబ్బంది నిర్వర్తించాల్సిన విధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది రోజువారి హాజరు పరిశీలించాలన్నారు. ప్రతి విభాగాధికారి వారి వారి విభాగాలలో జమ ఖర్చులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. దీనివలన దేవస్థానం రాబడి వ్యయాలపై విభాగాధిపతులందరికీ అవగాహన కలుగుతుందన్నారు. ఆడిట్ అభ్యంతరాలకు తగు సమాధానం రూపొందించి అభ్యంతరాలను తొలగించేందుకు అన్ని విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఆడిటర్ అభ్యంతరాలపై పాత రికార్డులను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అధునాతన పద్ధతిలో రికార్డు రూములు తయారు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రచురణ, ప్రచార విభాగంలో రాబోయే శ్రావణమాసాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రతి చోటా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. దుకాణాల అద్దె వసూళ్లు, కోర్టు కేసులపై చర్చించారు. ఇంజనీరింగ్ పనులు పూర్తి నాణ్యత కలిగి సకాలంలో పూర్తి చేయాలన్నారు. గంటా మఠం ప్రాంగణంలోని కౌమారీ దేవి అమ్మవారి ఆలయ నిర్మాణానికి, పాండవుల గుహ వద్ద కాలభైరవుడు ఆలయ నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. దేవస్థానం గదులు, కాటేజీల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబడాలన్నారు. క్యూ కాంప్లెక్స్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. గో సంరక్షణ శాల విభాగాన్ని పరిశీలిస్తూ దోర్నాల సమీపంలో ఉన్న దేవస్థానం భూమిలో పచ్చి గడ్డి పండించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం పూర్తి లోపు క్షేత్ర పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో దేవస్థానంలోని అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ లవన్న

వార్డు కార్యదర్శులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

వార్డు కార్యదర్శులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు కార్యదర్శులకు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ వెంకటరామిరెడ్డి సామ్ సాంగ్ గెలాక్సీ ట్యాబ్‌లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రీ సర్వే ప్రాజెక్ట్ కోసం వార్డు కార్యదర్శులకు ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఒ నాగరాజు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ : వైసిపి

ప్రజాశక్తి - బనగానపల్లె

కరాటేతో ఆత్మరక్షణ పొందవచ్చని వైసిపి నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 8న హైదరాబాదులో జరిగిన నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్ పోటీలలో పలుకూరు గ్రామానికి చెందిన బండారు పూర్ణిమ, సిద్దు గోల్డ్ మెడల్, బండారు శశాంక్ యాదవ్, వేణులు సిల్వర్ పతకాలు సాధించారు. సోమవారం మండలంలోని పలుకూరు గ్రామంలో కరాటేలో గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన కరాటే మాస్టర్ చంద్రను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుకూరు గ్రామానికి చెందిన విద్యార్థులు కరాటే నేషనల్ పోటీలలో గోల్డ్, సిల్వర్ పతకాలు సాధించడం హర్షనీయమన్నారు. క్రీడా పోటీలలో రాణించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పలుకూరు గ్రామ వైస్ ప్రెసిడెంట్ శివకృష్ణ, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న

లిక్కర్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

- డిఆర్ఒకు సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కుందూ నది కాలుష్యానికి కారకులైన నంద్యాల లిక్కర్ పరిశ్రమ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం.సుధాకర్, టి.రామచంద్రుడు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కరీం బాషా, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, బిసి సంఘం జిల్లా కార్యదర్శి వడ్డే సుబ్బారాయుడు, విద్యార్థి సంఘాల నేతలు రియాజ్ నాయక్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు నవీన్, రఘులు కోయిలకుంట్ల ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిఆర్ఒకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ గత 3 రోజులు నుండి నంద్యాలలో ఉన్న అల్కాహాల్ పరిశ్రమ నుండి వ్యర్థ రసాయనాలు కుందూలో కలవడం వల్ల లక్షలాది చేపలు చనిపోయాయని తెలిపారు. నష్టం అంచనా దాదాపుగా రూ. 10 లక్షలు అన్నారు. నీరు పూర్తిగా కలుషితమై దుర్వాసన వస్తుందని, నది తీరప్రాంతాలు సాగుకు, తాగడానికి, ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగే అవకాశం వుందన్నారు. తక్షణమే సంబంధిత పరిశ్రమ యాజమాన్యంపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోయిలకుంట్ల ప్రజా సంఘాల నాయకులు సుబ్బారాయుడు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలి : పిఎన్ఎం

ప్రజాశక్తి - నంద్యాల

సినిమా, టీవీ సీరియల్ వలన విష సంస్కృతి పెరిగిపోయిందని, వాటికి అడ్డుకట్ట వేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి ప్రోత్సహిస్తూ, ప్రాచీన కళలను కనుమరుగు చేస్తున్నాయని ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోయలకొండ నాగరాజు విమర్శించారు. సోమవారం స్థానిక తెలకపల్లి నరసింహయ్య భవనంలో ప్రజానాట్యమండలి (పిఎన్ఎం) జిల్లా కమిటీ సమావేశం నాయకులు ఆరోగ్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, మతతత్వ రాజకీయాలను ప్రజలకు వివరంగా తెలియజేయాల్సిన బాధ్యత పిఎన్ఎం కళకారులపై ఉందన్నారు. మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకుండా ఒకే దేశం ఒకే పన్ను, ఒకే భాష అంటూ ప్రజల హక్కులను కాలరాస్తే సహించబోమన్నారు. కళల ద్వారా ప్రజలను చైతన్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపడానికే ఆగస్టు 13, 14, 15వ తేదీల్లో జిల్లా స్థాయి పాట, ఆట, కోలాటం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు, వీరసేన, సుధాకర్, బంగారం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోయలకొండ నాగరాజు

సాయి రూపా ఫైనాన్స్ ఆగడాలను అరికట్టాలి

- డిఆర్ఒకు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని సాయి రూపా ఫైనాన్స్ ఆగడాలను అరికట్టాలని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ అధికారులను కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఎపి ఆటో వర్కర్స్ జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, ఆటో యూనియన్ నాయకులు కాజా, పాలు, రామచంద్రుడుతోపాటు ఆటో డ్రైవర్లు డిఆర్వోకి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పూర్తి కంతులు కట్టినా క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వకుండా సాయి రూపా ఫైనాన్స్ యాజమాన్యం ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమన్నారు. ఇలాంటి యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, యూనియన్ నాయకులు ఖాజా, రామచంద్రుడు లతోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు, ఆటో డ్రైవర్లు

నిత్యవసర ధరలు తగ్గించాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలు తగ్గించాలని ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుండిపెంటలోని ఆటోనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం టమోటాలు కేజీ 60 రూపాయలకు మాత్రమే అక్కడ ప్రజలకు అందిస్తుందని, మన రాష్ట్రంలో టమోటా ధర రూ.150 నుండి 250 రూపాయలకు పెరిగిందని, కేజీ చికెన్ 300 రూపాయలకు పైగా పెరిగిందని, గ్యాస్, నిత్యవసర ధరలు భారీగా పెంచారన్నారు. ఒక్కసారిగా ధరలు పెరగడంతో ప్రజలు కొనలేక తినలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్స్ ఇలా అనేక రంగాల కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు మండల అధ్యక్షుడు వై.శీను, బెనహర్, పి.మల్లికార్జున, గోపాల్ నాయక్, రాజు నాయక్, వీరయ్య, వెంకటేశ్వర్లు, ఎస్కే వలి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను చూపుతున్న ఫారెస్టు అధికారులు

దుప్పిని చంపిన కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - రుద్రవరం : చుక్కల దుప్పిని వేటాడి చంపిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. సోమవారం స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆదివారం హరినగరం సమీపంలోని గండ్లేరు రిజర్వాయర్ ప్రాంతంలో జింకలను వేటాడుతున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి సమాచారం అందిందన్నారు. వెంటనే ఆయన సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి జింకలను వేటాడుతున్న హరినగరంకి చెందిన వెంకటయ్య, పవన్ కళ్యాణ్, శేఖర్‌లను అదుపులోకి తీసుకున్నారని, మరో ఇద్దరు సూరి, శీను పారిపోయారన్నారు. పట్టుబడిన వారి దగ్గర నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారు వేటాడి చంపిన చుక్కలదుప్పిని పశు వైద్యాధికారుల చేత పోస్టుమార్టం చేయించి దహన సంస్కారాలు నిర్వహించామన్నారు. వన్యప్రాణి చట్టం కింద వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ప్రయాణికుల సౌకర్యార్థం, మెరుగైన సేవలు అందిచేందుకు నేడు ఉదయం 11 నుండి 12 గంటల వరకు నంద్యాల డిపోలో డయల్ యువర్ డియం ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు డిపో మేనేజరు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు సమస్యలు ఎమైనా వుంటే సెల్ 9959225800 నంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

మండల నిధులతో తాగునీటి పైపు లైన్లు

ప్రజాశక్తి - పగిడ్యాల : మండల నిధులతో దేవనగర్ కాలనీలో తాగునీటి పైపులైన్లు వేస్తున్నట్లు సర్పంచి పెరుమాళ్ళ శేషన్న సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దాదాపు రూ.4 లక్షల వ్యయంతో పైపులు వేస్తున్నామని చెప్పారు. తాగునీటి పైప్‌లైన్ వేయడం వలన దేవనగర్ కాలనీలోని తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచి శేషన్న

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - రుద్రవరం

మరమ్మతులు చేస్తున్న దృశ్యం

మండలంలోని మందలూరు గ్రామంలో రూ. 1 లక్ష 30 వేల నిధులతో తాగునీటి సమస్య పరిష్కారం చేసినట్లు వైసిపి నాయకుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నట్లు సర్పంచి నిర్మలమ్మ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో ఆమె రూ.1 లక్ష 30 వేలు సొంత నిధులు కేటాయించి గ్రామంలోని ముక్కల్ల వాగు వీధిలో చెడిపోయిన మోటారుకు మరమ్మత్తులు చేయించామన్నారు. అలాగే సచివాలయం దగ్గర కొత్త పైపులు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు.

గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

గర్భిణులు ప్రతినెలా క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భావన తెలిపారు. సోమవారం స్థానిక పిహెచ్‌సిలో ఆమె గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మల్లేశ్వర స్వామికి విశేష పూజలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో వెలసిన నేల బెలుం భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు రవి స్వామి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు ఉమ్మడి కర్నూలు జిల్లా, కడప, అనంతపురం జిల్లాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

గిరిజనుల అభివృద్ధికి ఎస్‌బిఐ తోడ్పాటు

ప్రజాశక్తి - కొత్తపల్లి : చెంచుగూడేలలో జీవిస్తున్న గిరిజనుల అభివృద్ధికి ఎస్‌బిఐ తోడ్పాటు అందిస్తుందని స్టేట్ బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు. సోమవారం కొత్తపల్లిలో ఉన్న గిరి భారతి మండల సమైక్య కార్యాలయంలో గిరిజన పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల కోసం స్టేట్ బ్యాంకులో ప్రత్యేక రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. రుణాలు తీసుకొని గిరిజన మహిళలు తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడుపుకోవాలన్నారు. క్రమం తప్పకుండా రుణాలు చెల్లించాలన్నారు. గిరిజనులకు బ్యాంకు లింకేజీ ఇతర జీవనోపాదులకు, విద్యకు లోన్లు అందిస్తామన్నారు. మహిళలందరూ తమ చిన్నారులను విద్యలో రాణించే విధంగా చిన్ననాటి నుంచే అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సిసిలు యూసఫ్, స్వాములు, ఒబిలు జయమ్మ, చిట్టెమ్మ, గువ్వమ్మ, వీరమ్మ, పలువురు చెంచులు పాల్గొన్నారు.

చెంచులతో మాట్లాడుతున్న ఎస్‌బిఐ మేనేజర్

వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - నందికొట్కూర్ టౌన్

అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నాయకులు బి.రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. పత్తి, మొక్కజొన్న, ఉల్లి, మిరప తదితర పంటలు నష్టపోయారని, పంటల బీమా కాకుండా వాతావరణం పరిగణలోకి తీసుకొని రైతులను ఆదుకోవాలన్నారు. కేవలం మెట్ట ప్రాంత రైతులే నష్టపోయరని రైతులను మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. నకిలీ విత్తనాలు, అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు పంట బీమా, ఇన్సూరెన్స్‌ను వారి ఖాతాలో తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. 2021- 2022కి సంబంధించిన పంటల బీమా మెట్ట రైతులకు ఇప్పటివరకు ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ మొదలై నెల 15 రోజులైనా రైతులకు రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో లేవన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకొని విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. జీరో వడ్డీ కింద రుణాలు రూ. 2 లక్షల వరకు ఇవ్వాలని, పావలా వడ్డీ కింద పెరిగిన ధరలకు అనుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపిఓ షేక్షావలికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల నాయ కులు పూజారి రామిరెడ్డి, పోలీసు రంగస్వామి, చందమాల నాగన్న, పిక్కిలి మాధవ నాయుడు, జంగాల శివ, కుమ్మరి రాము, నరసింహులు, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాడ పట్టి సమర్పణ

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండల ఆర్యవైశ్య మహిళాసంఘం ఆధ్వర్యంలో మహానంది గ్రామ మహిళలతో కలిసి శ్రీ కామేశ్వరి అమ్మవారికి ఆషాఢమాసం చీరెసారె కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, పాలక మండలి చైర్మన్ మహేశ్వర్ రెడ్డిలు స్వాగతించి ముందుగా గణపతికి, సీతారాములకు, వస్త్రాలు ధరింపచేసి మహానందీశ్వరుడికి అభిషేకార్చనలు చేశారు. ఆ తర్వాత కామేశ్వరి అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపుకుంకుమలు, ఇతర మంగళద్రవ్యాలతో వడి నింపి గోరింటాకు సమర్పించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వర్షాల కోసం రైతన్న ఎదురుచూపు

ప్రజాశక్తి - మిడుతూరు

వర్షాల కోసం రైతన్నలు ఎదురుచూపులు చూస్తున్నారు. మిడ్తూరు మండలంలో గత సంవత్సరం పోల్చుకుంటే ఈ ఏడాది వర్షాలు పడకపోవడంతో పంటలు సాగులో వెనుకబడి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. గత ఏడాది జూన్ తొలకరి చినుకుల పడడంతో ప్రత్తి, మొక్కజొన్న, కంది, కొర్రలు, తదితర పంటలు జూలై మొదటి వారంలోపు సాగు చేశారు. ఈ సంవత్సరంలో ఇంకా సంమృద్ధిగా వర్షాలు పడకపోవడంతో విత్తనాలు వేయడానికి రైతులు వెనుకడుగు వేస్తున్నారు. ఇలాగే ఇంకా కొద్దిరోజులు వర్షం పడకపోతే ఖరీఫ్ సీజన్ కోల్పోతామోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిడుతూరు మండలంలో దాదాపు 40 వేల ఎకరాలు మెట్ట భూములు ఉన్నాయి. ఈ భూములన్నింటికి వర్షాధారమే ఆధారం. వర్షాలు పడితే తప్ప పంటలు సాగు చేయడానికి సాధ్యం పడదు. సాగునీటి కోసం ఎన్నో ఏళ్ల తరబడి వ్యవసాయ, రైతు సంఘాల నాయకులతో కలిసి ఈ ప్రాంత రైతులు అనేక పోరాటాలు చేస్తున్నా అధికారుల వైపు నుండి, ప్రజా ప్రతినిధుల వైపు నుండి ఎలాంటి స్పందన కనిపించడం లేదని, దీంతో ఈ ప్రాంతం మెట్ట భూమి గానే మిగిలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వర్షం వస్తే తప్ప పంటలు పండించుకోవడానికి వీలులేదని వాపోతున్నారు. కనీసం ఒక్క తడి అయినా నీళ్ల పెట్టుకోవడానికి లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లేనట్టేనా? అని రైతులు దిగులు చెందుతున్నారు. వర్షం వచ్చే వరకు రైతులు ఎదురుచూపుగా చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎత్తిపోతల కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్నాం

మిడుతూరు మండలంలో దాదాపు అన్ని మెట్ట భూములు కావడంతో వర్షం పడితే తప్ప రైతులు పంటలు పండించుకోలేరు. ఈ ప్రాంతానికి ఎత్తిపోతల పథకాలు కావాలని ఎన్నో ఏళుగా రైతు సంఘాలు పోరాటాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు గాని అధికారులు గానీ ఏమాత్రం పట్టించు కోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి హంద్రీనీవా నుండి ఎత్తిపోతల ద్వారా సాగు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

- వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం నాయకులు.

ఎత్తిపోతల ద్వారా సాగు నీరు ఇవ్వాలి

నాకు ఉన్న సొంత భూమి రెండు ఎకరాలు, కౌలుకు 10 ఎకరాలు సాగు చేస్తున్నాను. గత సంవత్సరంలో వర్షాలు జూన్ మొదటి వారంలోని వర్షాలు పడడంతో జూలై మాసంకంతా పంటలు సాగు చేశాను. ఈ ఏడాది వర్షాలు జూలై నాటికి కూడా వర్షాలు సంమృద్ధిగా పడకపోవడంతో ఏమి చేయాలో దిక్కు తోచడం లేదు. మా భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా ఒక తడి సాగు నీరు ఇస్తే బంగారు పంటలు పండుతాయి.

- రైతు గోకారి, మిడుతూరు.

పంటలు సాగు చేయలేక పోతున్నాం

నాకు మూడు ఎకరాలు సొంత భూమి, 6 ఎకరాలు కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో పంటలు ఎలా పండుతాయని దిగాలుగా ఉంది. ప్రతి సంవత్సరం ఈ పాటికే ఖరీఫ్లో మొక్కజొన్న, కంది, పత్తి సాగు చేసే వాళ్ళము. ఈ ఏడాది ఇంకా వర్షం లేకపోవడంతో పంటలు సాగు చేయలేక పోతున్నాను. వర్షం ఎప్పుడు వస్తుందా అని ఆకాశం వైపే ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి మా ప్రాంతానికి ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని కోరుకుంటున్నాను.

- రైతు మా బాష, మిడుతూరు.

టిడిపితోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - చాగలమర్రి

టిడిపితోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల భవిష్యతుకు గ్యారెంటీ ఉంటుందని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం మండలంలోని మద్దూరు గ్రామంలో భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్ళి వైసిపి విధానాలను ఎండగట్టారు. ఆమె మాట్లాడుతూ పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మ్యానిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ఓబులమ్మ, మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, రాష్ట్ర టిఎన్‌టియుసి గుత్తి నరసింహులు, నంద్యాల జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు,టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సుబ్రమాణ్యం, అంజి, ఓబన్న, వెంకట సుబ్బయ్య, వీరయ్య, జమాల్, ఇమాం వళి, ఓబన్న, రఫి, చాంద్‌బాష, సంజీవరెడ్డి, రమణారెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లా, మౌలాలి, హనీఫ్, గఫార్, బషీర్, అజీం తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ గురించి వివరిస్తున్న మాజీ మంత్రి

నాలుగు నెలల నుంచి రేషన్ లేదు

- డిప్యూటీ తహశీల్దార్‌కు వనములపాడు గ్రామస్తులు ఫిర్యాదు

ప్రజాశక్తి - పగిడ్యాల

గత నాలుగు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదని మండలంలోని వనములపాడు గ్రామానికి చెందిన రామ పుల్లారెడ్డి, నాగేశ్వరరావు సోమవారం స్పందన కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి రేషన్ బియ్యం అప్పుడు వస్తాయి ఇప్పుడు వస్తాయంటూ తంబు వేయించుకొని వెళ్తున్నారే తప్ప ఇంతవరకు పంపిణీ చేయలేదని, బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని అధికారులతో అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచితంగా ఇస్తున్న బియ్యాన్ని కూడా సక్రమంగా పంపిణీ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. స్థానిక వీఆర్వోకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు నెల క్రితం ఆ షాపు డీలర్‌ను సస్పెండ్ చేశారని, విజిలెన్స్ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన నిత్యవసర సరుకులను స్వాధీనం చేసుకున్నారని, అందుకోసమే మీ కోటా పైనుంచి రావడం లేదని, వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తామని డిప్యూటీ తహశీల్దార్ మురళి గ్రామస్తులకు సమాధానం ఇచ్చారు.

స్పందనలో డిప్యూటీ తహశీల్దార్ మురళికి విన్నవిస్తున్న వనములపాడు గ్రామస్తులు

అర్హులందరికీ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం చాగలమర్రి పట్టణంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు వైసిపి మండల నాయకులు వలిసా గారి షరీఫ్ ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి స్వాగతం పలికారు. అడ్డవాగు వద్ద వార్డు సభ్యుడు ముల్లా బ్రాందీన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పాత బస్టాండు, కోయిటాకు గడ్డ, మోమిన్ విధి తదితర వీధుల్లో ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఇంటి స్థలాలు రాలేదని కొందరు ప్రజలు ఫిర్యాదు చేయగా తప్పనిసరిగా ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. మరికొందరు పింఛన్ల రాలేదని ఫిర్యాదు చేయగా తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, మండల అధ్యక్షుడు వీరభద్రుడు, ఉప సర్పంచ్ షేక్ సోహెల్, ఉప మండలాధ్యక్షుడు ముల్లా రఫీ, మండల కో ఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జాబీర్, ఎంపీటీసీ ఫయాజ్, లక్ష్మీరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ అధ్యక్షుడు కొండయ్య, పాత శివాలయం కమిటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి , సభ్యుడు శ్రీనివాసులు, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, ఏఈలు కొండారెడ్డి, ముల్లా షాజహాన్ , షఫీ ఉల్లా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పేదల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. నందికొట్కూరు మండలం నాగటూరు గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గడప గడపకు ఎమ్మెల్యే వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుస్సేన్, ఉండవల్లి ధర్మారెడ్డి, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయడమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని బేతంచెర్ల ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు. పట్టణంలోని దుర్గా పేట, బిఆర్ పేట కాలనీలలో వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, కౌన్సిలర్ కోట్ల మధు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, తిరుమలేశ్వర్ రెడ్డి, గూని నాగరాజు, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు మూర్తి జావలి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కోడే వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, రామనాయుడు, భాస్కర్, కోట్ల మధు, ఎద్దులన్న, తిక్క మధు, సమదాని భాష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

నందికొట్కూరు : సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

బేతంచెర్ల : సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపిపి

బస్సు యాత్రను జయప్రదం చేయండి : టిడిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలో భవిష్యత్‌కు గ్యారంటీ అనే పథకానికి సంబంధించిన ఈ నెల 13న జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని టిడిపి డోన్ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి నాయకులను, కార్యకర్తలను కోరారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి షేక్ష వలి చౌదరి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి, కన్వీనర్ ఎల్ల నాగయ్య మాట్లాడారు. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి అరాచకాలు చేస్తోందని, బడుగు బలహీన వర్గాల వారికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వైసిపి అరాచకం పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర ప్రజల కోసం చేపట్టే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి, క్రిస్టియన్ సెల్ కార్యదర్శులు రవీంద్ర నాయక్, మేకల నాగరాజు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, ఎస్సి జిల్లా కార్యదర్శి రుబెన్, పట్టణ అధ్యక్షుడు గూటం శివ, బీమా రెడ్డి, నాగేశ్వరరెడ్డి, పులయ్య, రాధాకృష్ణ, కౌన్సిలర్స్ అంజి, నంద్యాల మధు, రామ గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఇటీవల ఏలూరులో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వాలంటీర్లు సోమవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు సంఘీభావంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, మాదం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే శిరివెళ్లలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు నాలుగు రోడ్ల కూడలిలో ఆందోళన నిర్వహించారు. వాలంటీర్లకు వైసిపి నాయకులు అబ్దుల్ సలాం సంఘీభావం తెలిపారు. తక్షణమే పవన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. **చాగలమర్రి :** చాగలమర్రిలోని పాత జాతీయ రహదారిపై అడ్డవాగు వద్ద గ్రామ సచివాలయం వాలంటీర్లు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పట్టణంలోని వాల్మీకి నగర్‌లో సర్వే 354ఎ/2 గల పబ్లిక్ టాయిలెట్ దగ్గర ఉన్న మున్సిపాలిటీ ఖాళీ స్థలాన్ని కబ్జా చేసిన బోయ శివ శంకర (బోయ శివన్న)పై చర్యలు తీసుకోవాలని వాల్మీకి సంఘం నాయకులు సోమవారం కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ బోయ శివ శంకర్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తప్పుడు రిజిస్టర్ చేయించి కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టాదలిచాడన్నారు. మున్సిపాలిటీ స్థలం కబ్జాకు గురి కాకుండా కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోయ స్వాములు, నాగేశ్వరరావు, బోయ శేఖర్, వెంకటేశ్వర్లు, బోయ కష్ణ, ఉపేంద్ర, శ్రీధర్ తదీతరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని డాక్టర్ పవన్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నల్లకాలువలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.పవన్ కుమార్ ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఎంపిఎల్‌హెచ్‌పి శివ కుమార్, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ఖాతాలో నగదు మాయం

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని పెసరవాయి గ్రామానికి చెందిన పాణ్యం సుభద్రమ్మ అకౌంట్ నుంచి ఆధార్ కార్డు పేమెంట్ సిస్టం ద్వారా నగదు మాయమైన ఘటన ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. గతేడాది 2022 ఆగష్టు 29న రూ. 10 వేలు, సెప్టెంబర్ 1న రూ. 10 వేలు అకౌంట్ నుంచి డ్రా అయినట్లు స్టేట్మెంట్ ప్రకారం తెలిసింది. బాధితురాలు మాత్రం తమకు ఏమీ తెలియదని, తమ వాలంటీర్ గౌతమి భర్త ఆవుల వెంకటేశ్వర్లు వద్ద మాత్రమే వేలిముద్ర వేశామని పేర్కొంది. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

ఆత్మరక్షణకు ఆయుధం తైక్వాండో

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మరక్షణకు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఆయుధమని జిల్లా ఒలంపిక్స్ ఉపాధ్యక్షుడు శోభన్ బాబు అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని కరివేన డిపాల్ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఆత్మరక్షణకు ఆటలతో పాటు యుద్ధకళల్లో కూడా ప్రావీణ్యం పొందాలన్నారు. ఈ ప్రదర్శనలో తైక్వాండో క్రీడాకారులు చేసిన విన్యాసాలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తపరిచారని, శిక్షణ తీసుకోవడానికి విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారని, ఈ అవకాశం ఇచ్చిన హైస్కూల్ ఫాదర్ జైసన్‌కి శిక్షకుడు జి.విజయ్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో శిక్షకులు, జిల్లా, రాష్ట్రస్థాయి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలను సాగు చేయాలి

ప్రజాశక్తి - డోన్

రైతులు చిరు ధాన్యాలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ షఫీ తెలిపారు. సోమవారం మండలంలోని ఎర్రగుంట్ల రైతు భరోసా కేంద్రంలో వైయస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా ఖరీఫ్‌లో కొర్ర సాగు చేసే రైతులతో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెట్టుబడులు తగ్గించి నాణ్యమైన, అధిక దిగుబడులు పొందడమే పొలంబడి ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అరవింద్, నాగ సులోచన, రైతులు పాల్గొన్నారు.

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి

తనిఖీ చేస్తున్న అధికారులు

పురుగు మందుల షాపులను ఎడిఎ తనిఖీ

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని కృష్ణరావుపేట, తుమ్మలూరు, పాములపాడు గ్రామాలలో మొత్తం నాలుగు పురుగు మందుల షాపులను ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమానితంగా ఉన్న కిసాన్ బయో ఫార్ములేషన్ కంపెనీ కిసాన్ కో బ్రో మొక్కజొన్నకు సంబంధించిన గుళికలను పై అధికారుల ఆదేశాల మేరకు ప్రయోగశాలకు పంపించినట్లు తెలిపారు. 902 ప్యాకెట్లు 4510 కేజీల గుళికలు సుమారు రూ.9 లక్షల 01 వేల 098 విలువగల గుళికలను అమ్మకాలను నిలుపుదల చేసినట్లు చెప్పారు.

పాము కాటుకు ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని కడుమూరు గ్రామంలో ఉపాధి కూలీ మంగమ్మ(60) పాము కాటుకు గురై మృతి చెందింది. వివరాలు.. మంగమ్మ గత నెల 30వ తేదీ ఉపాధి పని చేస్తుండగా పాము కాటు వేసింది. వెంటనే తోటి ఉపాధి కూలీలు ఆమెను కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందింది. కుటుంబానికి వైయస్సార్ బీమా వర్తిస్తుందని ఎపిఒ తెలిపారు.

వేలం పాటలు వాయిదా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో సోమవారం జరిగిన టెంకాయల అంగడి వేలంపాటల్లో సరైన పాట రానందున వాయిదా వేసినట్లు ఈవో సాయి జయచంద్రా రెడ్డి, ఇన్స్పెక్టర్ హరిచంద్రా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరిగి వేలం పాటలు ఈ నెల 17న నిర్వహించనున్నట్లు చెప్పారు. వేలంపాటల్లో పాల్గొనదలచిన వారు పూర్తి వివరాలకు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

CHANGE PASSPORT NAME

Previous issued Passport this Name SHAIK IRFANA PARVEEN dissolved the marriage now at name NAIK IRFANA BANU changed for Passport name, H.No.7-333, S.B.I. Road, Banaganapalli.